క్లుప్తంగా

వైభవంగా సత్యసాయి జయంతి



దివ్యాంగులకు అన్నదానం

నగరి: పట్టణంలో గురువారం భగవాన్ పుట్టపర్తి సత్యసాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి సత్సంగ్ పట్టణ కన్వీనర్ మురళీధర్, తడుకుపేట కన్వీనర్ రమణ ఆధ్వర్యంలో సత్యసాయి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు చేశారు. భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం టీఆర్ కండ్రిగలోని శిరిడీస్ దివ్యాంగుల పాఠశాలలో అన్నదానం చేశారు.

డెంగీ జ్వరంపై అశ్రద్ధ వద్దు



సూచనలిస్తున్న సీహెచ్‌ఓ శ్రీనివాసులు

గంగాధర నెల్లూరు: సీజనల్ వ్యాధులు, డెంగీ జ్వరాల పట్ల అశ్రద్ధ వహించకుడదని సీహెచ్‌ఓ శ్రీనివాసులు తెలిపారు. జీడీ నెల్లూరు మండలం కె.వెంకటాపురం గ్రామంలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, డెంగీ జ్వరాల కేసులను సమీక్షించారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరాలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రక్త పరీక్షలు చేసుకోవాలని, కాచి వడ కట్టిన నీటినే తాగాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్ ధర్మేంద్ర, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూచిక బోర్డులో టీడీపీ బ్యానర్



సూచిక బోర్డుపై ఏర్పాటు చేసిన టీడీపీ బ్యానర్

పూతలపట్టు: వాహనదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సూచికబోర్డుపై టీడీపీ బ్యానర్ పెట్టడం ఏంటని గురువారం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు జాతీయ రహదారి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూతలపట్టు నుంచి రంగంపేట క్రాస్ వరకు మధ్యలో నేషనల్ హైవే సూచిక బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు. ఆ బోర్డుపై రహదారులకు సంబంధించిన వివరాలు పొందుపరిచారు. అయితే ఆ బోర్డుపై టీడీపీకి సంబంధించిన బ్యానర్లను నింపడంతో దారి తెలియక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీనిపై ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు మాట్లాడుతూ, బ్యానర్‌ను తొలగించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లతామని హెచ్చరించారు.

సీఆర్‌సీలు మండలాల్లోనే నిర్వహించాలి



వినతిపత్రమిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

చిత్తూరు కలెక్టరేట్ : సీఆర్‌సీ సమావేశాలు ఆయా మండలాల్లోనే నిర్వహించాలని ఏపీటీఎఫ్ (1947) జిల్లా అధ్యక్షులు గోపినాథమ్ గురువారం డీఈఓ విజయేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదీల్లో సీఆర్‌సీ సమావేశాల నిర్వహణకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఆ ఉత్తర్వుల్లో ప్రకారం మూడు, నాలుగు మండలాలు కలిపి ఒకే చోట సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సబ్జెక్ట్ సీఆర్‌సీ సమావేశాలు పాతపద్ధతిలోనే నిర్వహించాలని కోరారు.

వరసిద్ధుని సేవలో విజయానంద రెడ్డి



కాణిపాకంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డితో ఆలయ అధికారులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి దర్శించుకున్నారు. ఆయన గురువారం రాత్రి స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేదపండితులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు చిత్రపటం అందించారు.

రగ్బీ జాతీయ పోటీలకు ఎంపిక

వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సుప్రిత రగ్బీ జాతీయ పోటీలకు ఎంపికైంది. ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పీడీ బందిల కుమార్ తెలిపారు. గురువారం పెద్ద పాండూరులో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో విద్యార్థిని సుప్రితను ఎమ్మెల్యే ఆదిమూలం అభినందించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన



పుత్తూరు: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి, నాయకులు

పుత్తూరు: ప్రజా సంక్షేమమమే పరమావధిగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం పుత్తూరు మున్సిపాలిటీ అంబేడ్కర్ సచివాలయ పరిధిలో నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మధుసూదనరెడ్డితో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ప్రారంభించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ప్రజలందరూ జగనన్న పాలనకు పదికి పది మార్కులు వేసి, మళ్లీ జగనన్నే సీఎం కావాలంటూ నినదించారు. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అందిస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

సంక్షేమ సామ్రాజ్యం..

మధుసూదనరెడ్డి మాట్లాడుతూ జగనన్న సీఎం కాగానే సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్ష టీడీపీ అసత్య ప్రచారాలు నిర్వహిస్తోందని, దీన్ని తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్, కౌన్సిలర్లు పవన్‌కుమార్, ఏకాంబరం, నరసింహ, చిట్టిబాబు, జాన్‌కెనడీ, బాలసుబ్రమణ్యం, షకీలా, గుణా, వైఎస్సార్‌సీపీ నాయకులు లారీమోహన్, జయచంద్రా, జయబాబు, మునిరత్నం, చిన్నా, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, తిరునావక్కర్సు, కైలాసం తదితరులు పాల్గొన్నారు.



పుత్తూరు: వేపగుంటలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మధుసూదనరెడ్డి

వేపగుంటలో..

పుత్తూరు రూరల్ మండలం వేపగుంట గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును మధుసూదనరెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. గడప గడప వద్దకు వెళ్లి జగనన్న పాలనపై ప్రజాతీర్పును కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, గ్రామ సర్పంచ్ గిరిజాప్రసాద్, నాయకులు నరసింహులు, సంపత్, జయకుమార్, సుదర్శనం, లక్ష్మణమూర్తి, వెంకటేశులు, మోహన్‌గాంధీ, షణ్ముగం, రాజా పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం



విజయపురం: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

విజయపురం (నగరి): బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమైందని వైస్ ఎంపీపీ బాలాజీ, సచివాలయ మండల కన్వీనర్ రాజగోపాల్ అన్నారు. గురువారం విజయపురం మండలం కాళికాపురంలో వారు నాయకులు, కార్యకర్తలతో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను, సచివాలయ పరిధిలో నాలుగున్నర సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూపే బోర్డును ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను పలకరించారు. రాష్ట్రం సంక్షేమానికి కేరాఫ్‌గా మారిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఇలాంటి పనులు ఏవైనా జరిగాయా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కుల,మత, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వడమాలపేటలో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ

సీఎం జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి



కార్వేటినగరం: పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్వేటినగరం: జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని సర్పంచ్ జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సాతంబాకం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు సమానంగా ఆర్థిక, రాజకీయంగా పదవులు, గౌరవం కల్పించిన ఘనత సీఎం జగనన్నదే అని, 2024 ఎన్నికల్లో జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. అనంతరం సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అదేవిధంగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, యతీశ్వర్‌నాయుడు, రాజారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీపతి, చివాలయ కన్వీనరు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న రావాలి



పాలసముద్రం: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పుత్తూరు: వడమాలపేట మండలం తిరుమణ్యం గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించి, గ్రామంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు మాట్లాడుతూ నేడు ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రవి, సుధీర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, కిరణ్‌కుమార్, మదన్‌మోహన్‌రెడ్డి, శేఖర్, వెంకటాచలపతిరెడ్డి, వాసు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండల కేంద్రం పాలసముద్రం, ఎస్‌కేఆర్ పురం సచివాలయాల పరిధిలో మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పంచాయతీలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలసి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీటీసీ గోవిందరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ వేణు, వైస్ సర్పంచ్ సుమన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంచి మునికళ మృతికి సంతాపం



బాబురెడ్డిని పరామర్శిస్తున్న కుమారస్వామి రెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి : దేశమ్మ దేవస్థానం మాజీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచి బాబురెడ్డి భార్య మునికళ బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. గురువారం ఉదయం ఆమె పార్థివ దేహాన్ని మంత్రి ఆర్కేరోజా సోదరులు కుమారస్వామి రెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి సందర్శించి, పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాబు రెడ్డిని ఓదార్చారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమర్థవంతంగా కులగణన సర్వే



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

పాలసముద్రం: మండలంలో చేపట్టనున్న కులగణన సర్వేను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ విద్యావతి, తహసీల్దార్ బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలకు, ఆరోగ్య సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వందేళ్ల తర్వాత కులగణనపై సర్వేను రాష్ట్ర ప్రభుత్వం చేట్టిందని తెలిపారు. సర్వే ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక విద్య జీవన విధానం తెలుస్తుందన్నారు. డిసెంబర్ 30వ తేదీ నాటికి సర్వేకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. సచివాలయ పరిధిలో సెక్రటరీలు బాధ్యతతో సర్వే చేయాలని సూచించారు. అందువల్ల అందరు కలసికట్టుగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులందరికీ ఆరోగ్య సంరక్షణ కార్డులు



పశు ఆరోగ్య కార్డులను అందజేస్తున్న డాక్టర్ సాయిసుధ

గుడిపాల: పాడి రైతులందరికీ పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందజేయనున్నట్లు పశువైద్యాధికారి సాయిసుధ అన్నారు. వసంతాపురం, గుడిపాల పంచాయతీలలో గురువారం పాడి రైతులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను ఆమె అందజేశారు. ఆమె మాట్లాడుతూ 17,117 పశువులు గుడిపాలలో ఉన్నాయన్నారు. ఇందులో 4,560 పశువులకు సంబంధించి ఆరోగ్య సంరక్షణ కార్డులను అందజేయనున్నారు. మిగతా పశువులకు సంబంధించి విడతల వారీగా ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్డులో పశువులకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయని చెప్పారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ కూతకు వేళాయె..



విజేతలకు ఇవ్వడానికి సిద్ధం చేసిన ట్రోఫీలు, జ్ఞాపికలు

- నేటి నుంచి అండర్–17 రాష్ట్ర స్థాయి బాలబాలికల పోటీలు
- 13 ఉమ్మడి జిల్లాల నుంచి రానున్న 500మంది క్రీడాకారులు

చౌడేపల్లె: అండర్–17 రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు సర్వం సిద్ధం చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి. రామచంద్ర గురువారం తెలిపారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం నుంచి మూడురోజులపాటు బాలురు, బాలికలకు ఈ పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి 13 జిల్లాలనుంచి దాదాపు 500మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు. చౌడేపల్లె ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. బాలికలు, బాలుర కోసం వేర్వేరుగా రెండేసి కబడ్డీ కోర్టులు సిద్ధం చేశారు. రాత్రి పూటసైతం ఫ్లడ్ లైట్ల వెలుగుల్లోనూ ఆటల పోటీలు నిర్వహణకు ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పించినట్టు చెప్పారు.

విజేతలకు ట్రోఫీలు సిద్ధం

క్రీడల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో విజయం సాధించిన జట్లకు ట్రోఫీలతో పాటు జ్ఞాపికలు, పతకాలు ఇవ్వనున్నట్టు రామచంద్ర తెలిపారు. రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు, పిల్లారి జీవన్ ప్రకాష్, సర్పంచ్ వరుణ్ భరత్ సహకారంతో జ్ఞాపికలు సిద్ధం చేశారు. అలాగే ప్రతిభ చాటే ప్రతి జట్టుకు తగిన బహుమతులు ఇస్తామన్నారు. కార్యర్యమంలో క్రీడా పోటీల అబ్జర్వర్ రాంబాబు, స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి మల్‌రెడ్డి, పీడీలు వెంకటేష్, నితిన్, అజయ్, చంద్ర, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు సిద్ధమైన క్రీడా ప్రాంగణం

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి



వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో నాయకులు

గంగాధర నెల్లూరు: సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని సర్పంచ్ ఝూన్సీలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని చిన్నవేపంజేరి గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఝూన్సీలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగనన్న 99 శాతం హామీలను నెరవేర్చారని అన్నారు. చిన్నవేపంజేరి గ్రామ పంచాయతీలో అభివృద్ధి, నవరత్నాల పథకాల ద్వారా దాదాపు రూ.20 కోట్ల మేర నిధులు వెచ్చించామన్నారు. అనంతరం సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులతో కలిసి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి, అనంతరం నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఈఓపీఆర్డీ రాఘవేంద్ర రాజు, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..



వెదురుకుప్పం: జెండా ఆవిష్కరణ

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్లేప్లే బోర్డులను ప్రారంభించి, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు బండి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు రోసిరెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ'పై ఉచిత శిక్షణ

కార్వేటినగరం: రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో 'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ'పై ఇచ్చే ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మోహన్‌మురళి తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీపై మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ పొందిన వారు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. శిక్షణ పొందిన వారికి ఎన్‌ఎస్‌డీసీ, ఏపీఎస్‌ఎస్‌డీసీ సర్టిఫికెట్లు ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణకు ఎస్‌ఎస్‌సీ, ఐటీఐ, ఇంటర్, ఇతర డిగ్రీ అర్హత కలిగి, 18నుంచి 30 లోపు వయస్సు ఉన్న యువతీయువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8142509017 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

ప్రకృతి సాగుతో అధిక ఆదాయం



సూచనలిస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

పుత్తూరు: ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించడం ద్వారా ఖర్చులను గణనీయంగా తగ్గించుకుని అధిక లాభాలను పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం వడమాలపేట మండలం అప్పలాయి గుంటలో రాస్ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సహకారంతో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఖర్చుతో కూడిన వేరుశనగ పంటను సాగుకు రైతులు మొగ్గు చూపడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేయడం రైతుకు ఎంతో ఎంతో లాభదాయకమన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో తీసుకోవల్సిన మెలకువలను వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ దివ్య, రామకుమార్, మండల వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, గ్రామ వ్యవసాయాధికారులు జ్యోత్స్న, హైమవతి, రైతులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించాలి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి చంద్ర సురేష్

పాలసముద్రం: తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని మండల ప్రత్యేక అధికారి చంద్ర సురేష్ తెలిపారు. గురువారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో మండల పరిధిలోని బీఎల్‌ఓలకు తహసీల్దార్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఇప్పటికే బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి బీఎల్‌ఓ కూడా ఓటరు యాప్ వర్షన్ 4.7 ద్వారా నూతన ఓటర్ల నమోదు, పాతవి తొలగించడం వంటివి యాప్ ద్వారానే చేయించాలని తెలిపారు. ఓట్ల తొలగింపుపై సంబంధిత ఓటర్లకు నోటీసులు ఇచ్చిన తరువాతే తదుపరి చర్యలు తీసుకోవాలని బీఎల్‌ఓలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. డిసెంబర్ 2, 3 తేదీల్లోపు బీఎల్‌ఓలు ఇంటింటి సర్వే మరోసారి పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నాడు–నేడుతో అంగన్‌వాడీలకు మహర్దశ



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మసునంద

కార్వేటినగరం: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నాడు–నేడు పథకం కింద నూతన శోభ తీసుకురానుందని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద తెలిపారు. గురువారం వెలుగు కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. సీడీపీవో మాట్లాడుతూ నాడు–నేడు పథకం ఫేజ్2బీలో 63 అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మతులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, అలాగే కమిటీ మెంబర్లగా ఎంపికైన వారు బ్యాంకు ఖాతాలు ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ కమిటీల ఆధ్వర్యంలోనే నాడు–నేడు పనులు నాణ్యతగా చేపట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఐసీడీఎస్ అధికారి మోహన్‌రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళి, ఎంఈవో విజయకుమార్, సూపర్‌వైజర్లు ఇందిరా, శ్యామిని పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీజేపీ నేతల విమర్శలు



మాట్లాడుతున్న అజయ్‌కుమార్

తిరుపతి కల్చరల్: భారతీయ జనతా పార్టీ నేతలు కేవలం తమ రాజకీయ ఉనికి చాటుకునేందుకు అడ్డగోలుగా పస లేని విమర్శలు చేస్తూ కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఏఆర్.అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన స్వార్థ రాజకీయం కోసం అనేక పార్టీల మారిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పురంధేశ్వరి ఇటీవల రాష్ట్రంలో మద్యం, ఇసుక గురించి పచ్చి అబద్ధాలు వల్లించే ప్రయత్నం చేశారన్నారు. గత నాలుగేళ్లలో ఏపీలో మద్యం సేవించి 5 లక్షల మంది చనిపోయారని అసత్య ప్రచారాలు చేశారని, అది నిజమని ఆమె నిరూపించాలని, లేని పక్షంలో ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న మరో బీజేపీ నేత ఏ మాత్రం రాజకీయ అవగాహన లేకుండా రాష్ట్రంలో నిత్యావసర ధరలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విపరీతంగా పెంచిందని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిత్యావసర ధరలు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటాయన్న కనీస పరిజ్ఞానం కూడా లేకుండా విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ నష్టపోయిందని, ఈ మేరకు కేంద్రం విభజన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్న విషయం వీరికి గుర్తు లేదా ? అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక విమర్శలకు దిగడం దారుణమన్నారు. 1987 దేవదాయ శాఖ చట్టం ప్రకారం ఆలయాల అభివృద్ధికి, యాత్రికుల సంక్షేమానికి టీటీడీ నిధులు ఖర్చు చేయాలనే నిబంధన ఉందన్న విషయం మరిచి తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తుల ఆరోగ్యం కోసం, పారిశుద్ధ్యం కోసం టీటీడీ నిధుల కేటాయింపు నిర్ణయాన్ని సైతం అడ్డుకోవడం శోచనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు పసుపులేటి సురేష్, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కార్తీక జనార్దన్, వంశీ, మోహన్ పాల్గొన్నారు.